www.vaarthavedhikasurya.com

PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 341 ISSUE : 341 | శుక్రవారం, 8 మే, 2026 FRIDAY, MAY 8, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00




## బెంగాల్ అసెంబ్లీ రద్దు

- గవర్నర్ ఆర్.ఎన్ రవి ఉత్తర్వులు
- రాజీనామాకు మమత ససేమిరా అనడంతో నిర్ణయం

2లో..

# పదేళ్ల బిఆర్ఎస్ కన్నా రెండేళ్ల కాంగ్రెస్ బెటర్

- 25లక్షల మంది రైతులకు రూ.2లక్షల చొప్పున రుణమాఫీ
- బిఆర్ఎస్ నేతల విమర్శలు చూసి రైతులు నవ్వుకుంటున్నారు
- రైతులు ఆర్గానిక్ వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి
- వరంగల్ రైతుమేళాలలో పాల్గొన్న మంత్రి తుమ్మల



హన్మకొండ, (వార్త వేదిక సూర్య) మే 7: బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులను సీఎం రేవంత్‌రెడ్డి రెండేళ్లలోనే చేశారని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేశారని చెప్పారు. రైతులందరూ ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. రసాయనాల వాడకాన్ని తగ్గించకపోతే వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారుతుందని పేర్కొన్నారు. గురువారం హనుమకొండలో జరిగిన రైతుమేళాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి రైతు మేళాలో తుమ్మల పాల్గొన్నారు. బీఆరఎస్ నేతలు వరంగల్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిపై చౌవకబారు వ్యాఖ్యలు చేశారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై కేటీఆర్ అండ్ కో అసత్యాలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. రుణమాఫీపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కి లేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఎగ్గొడితే సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చారని ప్రస్తావించారు. యుద్ధం వల్ల యరియా ఆగిపోయినా మన రైతులకు యరియా అందించామని మంత్రి తుమ్మల తెలిపారు. యరియాపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా రూ.లక్షకోట్లను రైతుల కోసం ఖర్చు పెట్టామని తెలిపారు. కేసీఆర్ హయాంలోని అవినీతి, అహంకారాన్ని రైతులు ఎప్పటికీ మరచిపోరని చెప్పుకొచ్చారు. కాకతీయుల గడ్డపై కేటీఆర్, తదితరులు చేసిన ప్రసంగాన్ని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని విమర్శించారు. మొక్కజొన్నలు కొనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ధాన్యం, మొక్కజొన్నలు వీలైనంత త్వరగా కొనుగోలు చేయాలని వేదికపైనే కలెక్టర్లను మిగతా 2లో..




## ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు

- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం
- గృహ విప్లవం, రెవెన్యూ సంస్కరణలతో నవశకానికి శ్రీకారం
- అదనపు ఎమ్మార్వోల నియామకం
- ఏ చిన్న పొరపాటు జరిగిన ఉపేక్షించేది లేదు
- ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాల సమీక్ష
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే 7: ప్రతి పేదవాడికి సొంత ఇల్లును సమకూర్చడం, భూ యాజమానులకు తమ భూమి పై స్పష్టమైన హక్కులను కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో శాశ్వత మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. ఇల్లు, భూమి ప్రతి కుటుంబానికి ఆత్మగౌరవానికి ప్రతీకని పేదవాడికి భద్రమైన భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ సంకల్పం అని మంత్రి పేర్కొన్నారు. పేదల జీవితాల్లో గౌరవప్రదమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అనే మహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. పథకం కింద పేద కుటుంబాలకు వారి సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. దాదాపు 4 లక్షల ఇళ్లను మంజూరు చేసి, రాష్ట్రవ్యాప్తంగా గృహ విప్లవానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో మిగతా 2లో..



## నిజాయితీ, సేవాభావంతో పనిచేయండి

- భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలి
- ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లకు మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే7: ఎంతో మంది మధ్య పోటీపడి, నిబద్ధతతో కష్టపడి సాధించిన గ్రూప్‘1 డిప్యూటీ కలెక్టర్ల ఉద్యోగాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలని మిగతా 2లో..

# బీఆర్ఎస్ ఆఫీస్‌పై దాడి

- గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారు ధ్వంసం
- లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టిన పోలీసులు
- కరీంనగర్‌లో ఉద్రిక్తత
- బిజెపి కార్యకర్తులపై గూండాలు దాడులు చేయడమేంటి?.. ఇది దుర్మార్గమైన చర్య
- మండిపడ్డ కెటిఆర్,హరీష్ రావు



కరీంనగర్/హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే7: కరీంనగర్ పట్టణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉద్రిక్తతలకు కారణమయ్యాయి. బీజేపీ కార్యకర్తలు రెచ్చిపోయారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్‌పై కర్రలు, రాళ్లతో దాడి చేశారు. కిటికీల అద్దాలు పగులగొట్టారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రెస్‌మీట్ ముగిసిన 10 నిమిషాలకే బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడి కౌశిక్ రెడ్డి వాహనం ధ్వంసం చేశారు. కౌశిక్ రెడ్డిపై సైతం దాడికి యత్నించారు. దీంతో హుజురాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆరఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయంలోకి బీజేపీ శ్రేణులు చొచ్చుకెళ్లారు. ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. బీజేపీ కార్యకర్తలపై బీఆరఎస్ శ్రేణులు కర్రలతో దాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. బీజేపీ శ్రేణులను అరెస్ట్ చేసి.. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆరఎస్ కార్యకర్తలను క్యాంప్ కార్యాలయానికి తరలించి, గేట్లు మసేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో బీజేపీ శ్రేణులు ఆగ్రహానికి గురయ్యారు. గురువారం ఉదయం కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు పాడి కౌశిక్‌రెడ్డి కారు అద్దాలను ధ్వంసం చేశారు. దీంతో వెంటనే అప్రమత్తమైన పోలీసులు.. బీజేపీ శ్రేణులను చెదరగొట్టారు. భారీ బందోబస్తు నడుమ కౌశిక్ రెడ్డిని కరీంనగర్ నుంచి హుజురాబాద్‌కు తరలించారు. హుజురాబాద్ క్యాంప్ కార్యాలయంలో కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో బీజేపీ శ్రేణులు ఒక్కసారిగా లోపలికి దూసుకొచ్చే ప్రయత్నం చేశారు. కౌశిక్ రెడ్డి క్యాంప్ కార్యాలయంపై దాడికి యత్నించారు. మిగతా 2లో..




## పదేళ్లలో గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు
- అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేలా అభివృద్ధి
- 'నాస్కామ్ జీసీసీ సమ్మిట్ 2026'లో మంత్రి శ్రీధర్ బాబు

2లో..



## మహిళలకు శుభవార్త

- మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంపు
- ఈ మొత్తాలకు ప్రభుత్వమే వడ్డీల చెల్లింపు
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే7: మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ.10లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. అప్పటి వరకు అర్హత గల మహిళా సంఘాలకు రూ.5లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కల్పించామన్నారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.10లక్షలకు పెంచుతున్నామని వివరించారు. మహిళలపై భారాన్ని దించేందుకు వడ్డీ లేకుండా రెట్టింపు లోన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులకు రీ పేమెంట్ బాగా చేస్తున్నారంటూ మహిళా సంఘాలపై మిగతా 2లో..



2లో..

## రాజ్యాంగేతర శక్తిగా తమిళ గవర్నర్ వ్యవహారం

- ప్రజాతీర్పును గౌరవించకపోవడం అవమానం
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు

# కొనసాగుతున్న తమిళనాటకీయం

- గవర్నర్‌తో మరోమారు విజయ్ భేటీ
- మెజార్టీకి అవసరమైన మద్దతు లేఖలు కోరిన గవర్నర్
- టివికె పార్టీకి అధికారం దక్కడంపై తొలగని అనిశ్చితి
- అతిపెద్ద పార్టీగా టివికెను ఆహ్వానించాలి
- గవర్నర్ తాత్సారం చేయడం తగదు: లెఫ్ట్ పార్టీల డిమాండ్
- గవర్నర్ తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం
- నేడు లోక్‌భవన్ ముట్టడికి నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు



చెన్నై, మే7: తమిళనాడులో రాజకీయ పరిణామాలు క్షణక్షణానికి మారుతున్నాయి. టీవీకే చీఫ్ విజయ్ గురువారం మరోసారి లోక్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. తమిళనాడులో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి, అసెంబ్లీలో మెజార్టీ నిరూపించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ భేటీపై లోక్‌భవన్ తాజాగా ప్రకటన విడుదల చేసింది. గవర్నర్ ఆర్లేకర్‌తో విజయ్ భేటీ అయ్యారు. మెజార్టీ కనిపించడం లేదని వివరించారు. మెజార్టీతోనే రావాలని గవర్నర్ సూచించారు అని లోక్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. అయితే, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మరే ఇతర పార్టీని ఆహ్వానించబోమని విజయ్‌కు గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గవర్నర్ ఆహ్వానం మేరకే విజయ్ ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రెండు రోజుల వ్యవధిలో రెండుసార్లు వీరి భేటీ జరిగింది. కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన నేపథ్యంలో బుధవారం గవర్నర్‌తో టీవీకే చీఫ్ భేటీ కాగా.. సంఖ్యాబలంపై గవర్నర్ సంతృప్తి వ్యక్తం చేయలేదు. 118 మంది సభ్యులు సమకూరిన అనంతరం రావాలని సూచించినట్టు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని వీసీకే గవర్నర్‌ను కోరింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించే అవకాశంపై మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఇద్దరేసి ఎమ్మెల్యేలున్న వీసీకే, సీపీఐ సానుకూలంగా స్పందించినా, ఇంకా అధికారికంగా చెప్పలేదు. టీవీకేకు తొలుత అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాన్ని డీఎంకే కూడా వ్యక్తం చేసింది. ప్రొటోకాల్ ప్రకారం తమిళనాడు ముఖ్యమంత్రికి అందించే పోలీసు కాన్వాయ్‌ను విజయ్ నిరాకరించారు. ప్రమాణస్వీకారానికి ముందే ఆ ఏర్పాటు తనకు వద్దని విజయ్ చెప్పినట్లు టీవీకే వెల్లడించింది. తమిళనాడులో టీవీకే నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధం నెలకొనడంతో ఆయన కాన్వాయ్‌ను వెనక్కి తీసుకున్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. గురువారం పార్టీ నుంచి వచ్చిన స్పందనను పోలీసు అధికారులు కూడా ధ్రువీకరించారు. మిగతా 2లో..

## తమిళనాట మళ్లీ రిసార్ట్ రాజకీయాలు

- ఎమ్మెల్యేలను రిసార్టుకు తరలించిన ఎఐడిఎంకె
- అద్భుతం జరగబోతోందన్న ఎఐడిఎంకె నేత అన్బళగన్

చెన్నై, మే7: తమిళనాడు రాజకీయ వేదికపై మళ్ళీ 'రిసార్టు రాజకీయాలు' వేడెక్కాయి. గత కొద్దిరోజులుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, ఎఐడిఎంకె త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు అన్బళగన్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా ఒక ‘అద్భుతం’ జరగబోతోందని ఆయన వ్యాఖ్యానించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అన్బళగన్ విడియాతో మాట్లాడుతూ.. 'మాకు మిగతా 2లో..

# వెంకన్న గుట్టలో వైభవంగా 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు

### మే 8 నుంచి 12 వరకు ఘనంగా ఉత్సవాలు
### -- భక్తులకు దేవస్థానం ఆహ్వానం

మైలర్ దేవ్ పల్లి, మే 07 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్ మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని వెంకన్న గుట్ట, టి.ఎన్.జి.ఓస్ కాలనీ, పద్మశాలిపురం, కాటేదాన్‌లో ఉన్న శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ సాలాగ్రామ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు దేవస్థాన నిర్వాహకులు తెలిపారు.శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారి మంగళాశాసనములతో మే 8 నుండి మే 12 వరకు ఈ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఆరాధన, సేవాకాలం, విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ద్వారా తోరణ ధ్వజ కుంభారాధన, నిత్యావహనం, నివేదన శాత్తుమొరై వంటి విశిష్ట వైదిక కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు.మే 9న లక్ష్మీనారాయణేష్టి, ఎదుర్కోలు, స్వామివారి కళ్యాణ మహోత్సవం, పల్లకి సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అదే రోజు రాత్రి భక్తులకు అన్నప్రసాద వితరణ



చేయనున్నారు.మే 10న వసంతోత్సవం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాదాశీర్వచనం, సదస్యం కార్యక్రమాలు జరగను న్నాయి. మే 11న చక్రతీర్థం, మహాపూర్ణాహుతి, ధ్వజారోహణం, ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.అలాగే మే 12న హనుమజ్జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని పంచామృతాభిషేకం, విశేష



అర్చనలు, తమల పాకులతో అర్చనలు, 108 అరటిపండ్లతో ప్రత్యేక పూజలు, అప్పులమాల, వడమాలతో మహాపూజలు నిర్వహించనున్నట్లు దేవస్థాన అర్చకులు తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను సేవించి శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ సాలాగ్రామ వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని దేవస్థాన అర్చకులు శ్రీమన్నారాయణ చార్యులు కోరారు.



## విశాలభారతిలో ఘనంగా వరల్డ్ అథ్లెటిక్ డే సంబరాలు

చౌటుప్పల్ మే 7 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ పట్టణంలోని విశాల భారతి హై స్కూల్ నందు వరల్డ్ అథ్లెటిక్ డే సందర్భంగా పాఠశాలలో సమ్మర్ క్యాంప్ లో పాల్గొన్న విద్యార్థులకు వివిధ రకాల ఆటలను, డాన్స్, రన్నింగ్, ఋబిక్ క్యూబ్ ప్రథమ బహుమతి ప్రసన్నాంజనయులు, ద్వితీయ బహుమతి ధీక్షిత్ గెలుపొందినారు , ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి జెండా ఊపి ఆటలను ప్రారంభించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ... వివిధ ఆటలు మానవ శరీరానికి ఏ విధంగా ఉ పయోగపడతాయో తెలియజేశారు.ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ గురించి జాతీయ గీతం యొక్క గొప్పతనం గూర్చి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ఫౌండర్ కందుల మల్లారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యం శ్రీనివాస్, ఆంటోని, పి ఇ టి ప్రవీణ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చలో పరేడ్ గ్రౌండ్ సభను విజయవంతం చేయాలి : యువ మోర్చా నాయకుల పిలుపు

మైలర్ దేవ్ పల్లి, మే 07 ( వార్త వేదిక సూర్య ) :





మే 10వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ నేపథ్యంలో చలో పరేడ్ గ్రౌండ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అత్తాపూర్--హైదర్గూడ డివిజన్ యువ మోర్చా నాయకులు పిలుపునిచ్చారు.అత్తాపూర్--హైదర్గూడ డివిజన్ యువ మోర్చా అధ్యక్షుడు సుల్గే మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, డివిజన్ పరిధి నుంచి 100కు పైగా బైక్‌లతో భారీ ర్యాలీగా పరేడ్ గ్రౌండ్‌కు తరలివెళ్లాలని కోరారు. ప్రధాని సభను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు సుల్గే వెంకటేష్, పస్పుల సందీప్ ముదిరాజ్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అమర్ రెడ్డి, భూపాల్, అఖిల్, లఖన్, శివరాజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన పద్మశాలి కో-ఆపరేటివ్ చైర్మన్

మైలర్ దేవ్ పల్లి,మే 07 ( వార్త వేదిక సూర్య ) :





టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పద్మశాలి కో-ఆపరేటివ్ లిమిటెడ్ నూతన చైర్మన్ గూడూరు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్రీనివాస్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పద్మశాలి సామాజిక వర్గ సమస్యలు మరియు సహకార సంస్థ ద్వారా చేపట్టబోయే భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మసున రవికుమార్, కోణంపేటకు చెందిన నర్సింగ్ భోగ జగదీష్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి బొల్ల వెంకటేష్, ఎంగలి ప్రసాద్, తాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడీ సభ విజయవంతానికి రాజేంద్రనగర్‌లో బీజేపీ సన్నాహక సమావేశం

### - మే 10న పరేడ్ గ్రౌండ్ సభకు భారీగా తరలిరావాలని పిలుపు

మైలర్ దేవ్ పల్లి, మే07 ( వార్త వేదిక సూర్య )



రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మే 10వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన ఆగ్రహ బహిరంగ సభను విజయవంతం చేయుటకై బీజేపీ నాయకులు విస్తృత సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి పొన్నామోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మరియు జాతీయ కార్యవర్గ సభ్యులు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ విజయం సాధించడం ఖాయమని, వికసిత్ తెలంగాణ లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.దేశ అభివృద్ధి, తెలంగాణ పురోగతికి ప్రధాని మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని, అందుకే నియోజకవర్గంలోని ప్రతి బూత్ నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పరేడ్ గ్రౌండ్ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమా వేశంలో రాష్ట్ర, జిల్లా పదాధికారులు, అసెంబ్లీ మరియు డివిజన్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ వేంకన్న గుట్ట దేవస్థానంలో తూర్పు రాజగోపుర నిర్మాణ పనులు

### - ధన, వస్తు రూపంలో విరాళాలు సమర్పించండి: ఆలయ నిర్వాహకులు

మైలర్ దేవ్ పల్లి, మే 07 ( వార్త వేదిక సూర్య ) :

మైలార్దేవ్పల్లి పరిధిలో వెంకన్న గుట్ట ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో తూర్పు రాజగోపుర నిర్మాణ పనులు కొనసాగు తున్నాయి. ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయరు స్వామి వారి మంగళాశాసనములతో నిర్వహించ బడుతోంది.వేంకటాద్రి సమస్థానం బ్రహ్మాండే నాస్తి కించనవేంకటేశ సమో దేవో నభూతో న భవిష్యతి"అనే పవిత్ర శ్లోకంతో భక్తులలో భక్తి భావనను పెంపొందిస్తూ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు.శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానము లో చేపట్టిన తూర్పు రాజగోపుర నిర్మాణానికి భక్తులు ధన, వస్తు రూపంలో విరాళాలు సమర్పించాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు.రాజగోపుర నిర్మాణంలో భాగస్వాములు కావడం ద్వారా శ్రీవారి కృపకు పాత్రులు కావచ్చని వారు తెలిపారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



### రాజేంద్రనగర్‌లో మర్యాదపూర్వక భేటీ - - పార్టీ బలోపేతంపై చర్చ

మైలర్ దేవ్ పల్లి, మే07 ( వార్త వేదిక సూర్య ) :

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని బీఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం



రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని కలిసి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేత కార్యక్రమాలపై చర్చించారు.పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పి. ధర్మరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ ఉద్యమ నాయకుడు ఎర్రోళ్ల యాదయ్య, రావుల జంగయ్య, సరికొండ దుర్గేష్, బండ్ల నరేంద్ర, ప్రొఫెసర్ రవీందర్, గిరిబాబు, కట్టెలమండి గౌతమ్, ఉదయ్ రెడ్డి, రాము యాదవ్, విజయ్, అనూప్ రెడ్డి, నీరజ్, ఆకాశ్, అఖిల్, జి. రాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కో-ఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్‌గా గుడూరి శ్రీనివాస్ నియామకం

మైలర్ దేవ్ పల్లి, మే 07 ( వార్త వేదిక సూర్య ) :



పద్మశాలి కో-ఆపరేటివ్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమి తులైన గుడూరి శ్రీనివాస్ గారికి పలువురు కాంగ్రెస్ నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అలాగే టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.చేనేత రంగ అభివృద్ధికి, పద్మశాలి సమాజ సంక్షేమానికి గుడూరి శ్రీనివాస్ గారు కృషి చేసి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మసున రవికుమార్, ప్రధాన కార్యదర్శి బొల్ల వేంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నార్సింగిలో నీటి కష్టాలపై బీఆర్ఎస్ ఆందోళన



### - ఈ నెల 16న భారీ ధర్నా
### - 'వాక్ ఫర్ వాటర్'కు పిలుపు

మైలర్ దేవ్ పల్లి, మే 07 ( వార్త వేదిక సూర్య ) :

నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను నిరసిస్తూ ఈ నెల 16వ తేదీన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా మరియు "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ప్రకటించారు. "మా నీరు మాకే ఇవ్వండి" అనే నినాదంతో ఈ ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. నార్సింగి సర్కిల్ పరిధిలోని పలు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రోజురోజుకూ తీవ్రమవుతోందని, వాటర్ వర్క్స్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు సంబంధిత అధికారులను కలిసి సమస్యలను వివరించి వెంటనే నీటి సరఫరాను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు, తాగునీటి సంక్షోభంపై ఒత్తిడి తీసుకురావడానికి ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ ముక్తార్, సీనియర్ నాయకులు నరసింహ, బొమ్మాలి మల్లేష్, గణేష్ రెడ్డి, గణేష్, మహిపాల్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మహిళా విభాగం నుంచి అధ్యక్షురాలు తనీషా, ఇందిరమ్మ, సుమిత్ర తదితరులు మద్దతు తెలిపారు.ఈ నెల 16న నిర్వహించే ధర్నా మరియు "వాక్ ఫర్ వాటర్" కార్యక్రమంలో నార్సింగి సర్కిల్ పరిధిలోని ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు

## ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి - కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, మే 07(వార్త వేదిక సూర్య)

సికింద్రాబాద్ నియోజకవర్గం పరేడ్ గ్రౌండ్ లో మే 10వ తేదిన జరగబోయే ప్రధాని మోదీ సభ ఏర్పాట్లను గురువారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, లక్ష్మణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, యువకులు మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్, తదితరులు పాల్గొన్నారు



# పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర ప్రమాదం

## టైర్ బ్లాస్ట్‌తో పల్టీలు కొట్టిన కారు..

## ఐదుగురు యువకులకు గాయాలు

మైలర్ దేవ్ పల్లి, మే 07 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై గురువారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లార్డ్స్ కాలేజ్ నుంచి బర్కత్‌పుర వైపు వెళ్తున్న సుజుకి ఎస్-క్రాస్ కారు (టీ ఎస్ 09ఈ వి 5663) అతివేగంతో ప్రయాణిస్తూ పిల్లర్ నెంబర్ 150 సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టింది.డివైడర్‌ను బలంగా ఢీకొన్న కారు పల్టీలు కొడుతూ మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు రోడ్డుపై బోల్తా పడింది. ఈ ప్రమాదంలో రోడ్డుపక్కన ఏర్పాటు చేసిన మూడు ట్రీ పాట్స్ ధ్వంసమయ్యాయి.కారును ఎం.డి షఫియాన్ అర్షాక్ నడుపుతుండగా, అతనితో పాటు అల్తాఫ్, అబ్దుల్లా ప్రయాణి స్తున్నారు. ప్రమాదంలో వారికి స్వల్ప గాయాలు కాగా, అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు.

సాయంత్రం 4:20 గంటల సమయంలో జరిగిన ఈ ఘటనపై సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కంబాలపల్లిలో బొడ్రాయి పండుగ

## పాల్గొన్న బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మే 7 ( వార్త వేదిక సూర్య):-



చందంపేట మండలం కంబాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన బొడ్రాయి టనాబీ శిలఊ పండుగ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం వారిని శాలువతో సత్కరించ చందంపేట మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# యువకులకు క్రికెట్ కిట్టు, వాలి బాల్, నెట్‌ను అందించిన బిఆర్ఎస్ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మే 7 (వార్త వేదిక సూర్య):-





డిండి మండలం పరిధిలో పెద్ద తండ మాజీ సర్పంచ్ కట్రావత్ వెంకటేష్ కోరిక మేరకు తండ యువకులకు బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ క్రికెట్ కిట్టు మరియు వాలి బాల్ నెట్ అందజేశారు. ఈ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ రాఘవ చారి మాజీ ఎంపీటీసీ సరియ నాయక్. బి ఆర్ ఎస్ దాసరి నెమలి పూర్ సర్పంచ్ రఫీయా బేగం - బషీర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయక్. మాజీ ఉప సర్పంచ్ విజయ్ నాయక్ నిజాం ననగర్ మాజీ సర్పంచ్ నరేశ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు

# చింతల్‌మెట్‌లో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు అవగాహన కార్యక్రమం



మైలర్ దేవ్ పల్లి, మే 07 ( వార్త వేదిక సూర్య ) :

భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చింతల్‌మెట్ లేబర్ అడ్డాలో భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు లేబర్ కార్డు ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని ఎలా పొందాలనే అంశాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమం ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండల అధ్యక్షుడు ఎండి సలీం, కార్యదర్శి సయ్యద్ ఖాజా అధ్యక్షతన జరిగింది. సమావేశానికి శంషాబాద్‌కు చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి. వల్య, జూనియర్ అసిస్టెంట్ శ్యాం కుమార్ హాజరై కార్మికులకు పలు సూచనలు చేశారు.వారు మాట్లాడుతూ ప్రతి భవన నిర్మాణ కార్మికుడు రూ.110 చెల్లించి భవన నిర్మాణ సంక్షేమ మండలిలో నమోదు చేసుకోవాలని సూచించారు. నమోదు చేసుకున్న కార్మికులకు ఐదేళ్ల పాటు లేబర్ కార్డు చెల్లుబాటు అవుతుందని తెలిపారు. కార్డు కలిగిన ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా కింద రూ.10 లక్షలు, సహజ మరణం సంభవిస్తే రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని చెప్పారు.అదేవిధంగా వసతి సహాయం,



వివాహ కానుకల కింద రూ.30 వేల వరకు ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి మీసేవ ద్వారా లేబర్ కార్డును రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు జమ అవుతుందని, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అలీ భాయ్, సిపిఐ చింతల్‌మెట్ శాఖ కార్యదర్శి ఎండి సాబీర్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వంకేశ్వరం రాములు మృతి బాధాకరం

## మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి

దేవరకొండ మే 7 వార్త వేదిక సూర్య):-

చింతపల్లి మండలం, తీదేడు(వెంకటంపేట)గ్రామానికి చెందిన వంకేశ్వరం రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో అక్షిడెంట్ లో మృతి చెందాడు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి భార్య వంకేశ్వరం పుల్లమ్మ కు 10000 పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసి అందజేసిన తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, సందే లక్ష్మయ్య, పల్లెటి నర్సింహ,కటపాక వెంకటయ్య,మర్ల శ్రీరాములు,ఉడుత లింగయ్య,సందే వెంకటయ్య,సందే నిరంజన్,సందే చంద్రయ్య,సందే రామలింగం,సందే రమేష,వంకేశ్వరం సుధకర్, వంకేశ్వరం శ్రీకాంత్,వంకేశ్వరం ప్రశాంత్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సేవలు అభినందనీయం



## ప్రతిరోజు మజ్జిగ పంపిణీ తో ప్రజలు సేద తీరుతున్నారు

## దాత ఎండి లతీఫ్ ను అభినందించిన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

దేవరకొండ మే 7 (వార్త వేదిక సూర్య)

కేఎంపి హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. జయంతి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో వేసవికాలం లో ఏర్పాటుచేసిన చలివేంద్రంలో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేసి కార్మికులు, ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప విషయం అన్నారు. సహృదయంతో గురువారం చలివేంద్రానికి పెరుగు పంపిణీ చేసిన భారత్ బైక్ బజార్ యజమాని ఎండి లతీఫ్ ను సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి సన్మానించి అభినందించారు. కెఎంపి హెల్పింగ్ హాండ్స్ మునుముందు గొప్పగా సేవలందించాలని అన్నారు. కేఎంపి హెల్పింగ్ హాండ్స్ సొసైటీకి తాను ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించి తోడుగా ఉంటానన్నారు. వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడమే గొప్ప విషయం అని, అలాంటిది దాతల సహకారంతో ప్రతిరోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము,కూన భానుచందర్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, దండు రవికుమార్, సురేందర్ రెడ్డి, బొడ్డుపల్లి మల్లికార్జున్, పి సైదులు, మాధవ్, శ్రీను నాయక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం బోర్ వేయించిన బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మే 7 (వార్తా వేదిక సూర్య ):-

పి ఏ పల్లి మండలం నక్కల్ పెంట లో కొలువైన శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయానికి బోర్ కావాలని బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ పంచాయతీ నాయకుల కోరిక వారి కోరికను మన్నించి ఈ రోజు బి ఆర్ యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో బోర్ వేయించడం జరిగింది ఈ కార్యక్రమం నక్కల్ పెంట తండ స్థానిక సర్పంచ్ జటావత్ విమల స్వామి నాయక్ గారు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ య స్ పార్టీ అజ్మపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ . మాజీ గ్రామ అధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ జోహార్ లాల్ గురు స్వామి మోతిలాల్. దేవాలయ కమిటీ చైర్మన్ శ్రీధర్. ప్రస్తుత ఉప సర్పంచ్ మ-ునయ్యా నాయక్. కస్న . ధర్మ. అంతి లాల్. జన్న నాయక్.



పురైయా. బుగ్గ. లచ్చు. రతన్.గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు



# కటికబండతండ గ్రామ పంచాయతీని సందర్శించిన బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మే 7 ( వార్త వేదిక సూర్య):-



గుండ్లపల్లి (డిండి) మండలం పరిధిలోగల కటిక బండ తండ బి ఆర్ ఎస్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కొర్ర లక్ష్మి - బద్రు నాయక్ గారి ఆహ్వానం మేరకు తండను సందర్శించి గ్రామ పంచాయతీ ప్రజలతో బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయకులతో కలిసి బోజన కార్యక్రమం చేయడం జరిగింది . అనంతరం వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ రాఘవ చారి. మాజీ ఎంపీటీసీ సరియ నాయక్ సర్పంచ్ బి ఆర్ ఎస్ దాసరి నెమలి పూర్ రఫీయా బేగం బషీర్. స్థానిక సర్పంచ్ కొర్ర లక్ష్మి బద్రూ నాయక్. గోపాల. అరుణ్ రమేష్ మల్లేష్ ఉప సర్పంచ్ విజయ్ నాయక్. పెద్ద తండ మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయక్. బాలాజీ నాయక్ గణేష్. తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ మే 7 ( వార్త వేదిక సూర్య):-



దేవరకొండ మండలం లోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన చెన్నయ్య -పద్మ ల కుమారుడు అనిల్-శిరీష ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రీను, యాదయ్య, మలేష్ ,కడారీ అంజయ్య, వెంకటయ్య, కడారీ వెంకటయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలను గుర్తించిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మే 7 (వార్త వేదిక సూర్య )





ప్రభుత్వం నియమించిన,రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్, మాజీ జెడ్పీటిసి గుంజ రేణుక నారాయణ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నీ ప్రత్యేకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన ప్రజా ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర చరిత్రలో వడ్డెరలను గుర్తించిన ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారని తెలియజేయడం జరిగింది, రాష్ట్రంలో వడ్డెరల సమస్యలను, ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు, సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వానికి, వడ్డెర కమ్యూనిటీకి వారధిగా ఉండాలని సూచించారు.వారి వెంట అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజులాకర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ నర్రా బాలు, వడ్డెర సంఘం నాయకులు రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు



## చిన్నారులను ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ మే 7 (వార్త వేదిక సూర్య):-

చింతపల్లి మండలం లోని పోలేపల్లి రామ్ నగర్ కు చెందిన వెంకటం పేట కు చెందిన పద్మ - వెంకటేష్ దంపతుల చిన్నారులు గౌతమ్- సుమన శ్రీ -సూచీ శ్రీ ల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమం లో భాగంగా మాల్ పట్టణం లోని సుమతి ఫంక్షన్ హాల్ లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ మే 7 (వార్తా వేదిక సూర్య ):-





చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. అనంతరం గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెల్లుగూరి వల్లపు రెడ్డ, యాసాని రాజవర్ధన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు,కేతావత్ శంకర్ నాయక్, అరేకంటి రాములు, కేతవత్ రవీందర్, కౌన్సిలర్ కేతావత్ రుప్లా, పల్స వెంకటయ్య,సర్పంచులు రయినబోయిన శ్రీను, రాజేందర్ రెడ్డి,కిషన్, హరిలాల్,నగేష్,తదితరులు పాల్గొన్నారు

# వడ్లు కొనమంటే అడ్డమైన కొర్రీలా

**-వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.**

**-ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారు.**

**-అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు**

**-కేసీఆర్ గారు ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు**

**-పెండిపాకుల గ్రామ పంచాయతీ పరిధిలోని బాబులా తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ మే 7 (వార్తా వేదిక సూర్య):-

వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం కొండమల్లెపల్లి మండలం పెండిపాకుల ధాన్యం కొనుగోలు కేంద్రంను మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన చెందుతున్నారు అని ఆయన తెలిపారు. ములుగే నక్కపై తాటి పండు పడ్డట్టు రైతు పరిస్తితి ఉంది అని ఆయన అన్నారు. అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేక పోయారు అని అన్నారు. గన్ని బ్యాగులు ఇచ్చే పరిస్తితిలో ప్రభుత్వం లేదు అని అన్నారు. కేసీఆర్ గారు ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు అని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం రైతుల నుండి తరుగు పేరిట 2 కేజీల వడ్లు కట్ చేస్తున్నారు అని వెంటనే ఆపాలని కోరారు. మిల్లర్లు 3కేజీలు కట్ చేస్తున్నారు అని ఆయన తెలిపారు. అధికారులు ఏం చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల్లో తిరగాలి అని సూచించారు ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది అని అన్నారు. పాలన చేతకాకుంటే రేవంత్ రెడ్డి దిగిపోవాలి అని కోరారు రేవంత్ రెడ్డి డిల్లీ వెళ్ళి ఏం సాధించారు అని ఆయన ప్రశ్నించారు. దేవరకొండ ఎమ్మెల్యే సోషల్ మీడియాకే పరిమితం అయ్యారు అని ఆయన అన్నారు. రైతుల సమస్యలు పట్టించుకొని దేవరకొండ ఎమ్మెల్యే అని ఆయన అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతుల సమస్యలు పరిష్కారం చేయాలి ఆయన కోరారు. మిల్లర్ల వద్ద కమిషన్ లు తీసుకుంటున్న మంత్రులు, ఎమ్మెల్యేలు అని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన 7 గ్యారంటీలు, 420హామీలు అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. అధికారులతో ఫోన్లో మాట్లాడి తక్షణమే ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు నియోజకవర్గంలోని, ఆర్జాలబావి,దండంపల్లి,ఎస్ ఎల్ బి సి, ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పలు అక్రమాలు రైతుల నెత్తి మీద శఠగోపం...**

**50 రోజులైనా సగం కూడా పూర్తిగాని ధాన్యం సేకరణ.**

**బస్తాకు 42 కిలోల 700 గ్రాముల తూకం...**

**బస్తాకు మూడు రూపాయల మామూళ్లు...**

**తూకం వేసిన వెంటనే ట్రక్ షీట్ ఇవ్వని కొనుగోలు కేంద్రాల అధికారులు.**

**దిగుమతి దగ్గర.. మిల్లర్ల పేచి.. ట్రక్ షీట్లు మార్పించమని వత్తిడి.**

**తీవ్రంగా నష్టపోతున్న రైతులు.. పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు..**

**చోద్యం చూస్తున్న జిల్లా మంత్రులు...**

**ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యం వీడకుంటే.. కలెక్టరేట్ ముట్టడిస్తాం..కంచర్ల.**



నల్గొండ టౌన్ మే 7 (వార్త వేదిక సూర్య)

నేడు నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నియోజకవర్గంలోని ఆర్జాల బావి,ఎస్ఎల్ బి సి, దండంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు... ఈ సందర్భంగా రైతులు... తమకు జరుగుతున్న అన్యాయాలపై తమ గోడును వెళ్ళబోసుకున్నారు... ధాన్యం తీసుకువచ్చి నెల అయినా ఇంకా తూకం వేయడం లేదని... కొర్రీ లు పెడుతున్నారని, కోదండరాం వచ్చిపోయిన దగ్గర నుండి.. బస్తా తూకం 42 కిలోల 700 గ్రాములు వేస్తున్నారని.. ట్రక్ షీట్ వెంటనే ఇవ్వట్లేదని బస్తాకు మూడు రూపాయల వరకు మామూలు వసూలు చేస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు... అయినా దిగుమతి దగ్గర వచ్చేవరకు తూకం తక్కువ వచ్చిందని మళ్లీ ట్రక్ షీట్ మార్పిస్తున్నారని.. తమను అన్ని విధాలుగా మోసం చేసి దోచుకుంటున్నారని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ... కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా.. ధాన్యం ఎంత వస్తే అంత కొనుగోలు చేశారని, కానీ నేడు కాంగ్రెస్ నాయకులు, మంత్రులు, అధికారులు..మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నారని... తూకంలో మోసం లంచాలు... తమకిష్టమైన వారికే ముందుగా



తూకం వేయడం లాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని... తక్షణమే జిల్లా అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని... రైతుల నుండి ధాన్యం వెంటనే ఎటువంటి కొర్రీలు లేకుండా సేకరించాలని... లేకుంటే బి ఆర్ ఎస్ పార్టీ.. జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు..

రైతులకు ఎటువంటి నష్టం జరిగిన తాము సహించబోమని తెలియజేశారు...

నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి, నారబోయిన బిక్షం తుమ్మల లింగస్వామి, బొజ్జ వెంకన్న, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్,, పెరిక యాదయ్య పేర్ల అశోక్, దొడ్డి రమేష్ బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్, కుందూరు దీపిక ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి, గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, దండంపెల్లి సత్తయ్య, వజ్జ శీను బడుపుల శంకర్ తవిటి కృష్ణ, కందుల లక్ష్మయ్య, కోట్ల జయపాల్ రెడ్డి,ఉప్పల మురళి, ఖతర్నాక్,దండంపల్లి సర్పంచ్ మల్లేబోయిన బుచ్చిరాజు, మాజీ సర్పంచులు అల్లి వెంకన్న, కోట్ల జయపాల్ రెడ్డి, నారబోయిన నరసింహ, పనస శ్రీను, బొడ్డుపల్లి శ్రవణ్ కుమార్ తదితరులు వెంట ఉన్నారు

# శాలిగౌరారం మండలం విద్యుత్ శాఖ నిర్లక్ష్యం

## - రైతు నూక గణేష్‌కు భారీ నష్టం

నల్గొండ టౌన్ మే 7 (వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండలం, పెర్కకొండారం గ్రామానికి చెందిన కోళ్ళ ఫాం రైతు నూక గణేష్ గారు తీవ్ర అన్యాయానికి గురయ్యారు. గత ఆదివారం వచ్చిన ఈదురుగాలులకు కరెంటు స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. కానీ అడ్లూర్ పరిధిలో ఉన్న లైన్మెన్ నిర్లక్ష్యం, సంబంధిత విద్యుత్ అధికారుల స్పందన లోపం కారణంగా గంటలు కాదు... రోజులు గడిచినా కరెంటు పునరుద్ధరణ జరగలేదు.

దీంతో కోళ్ల ఫామ్‌లో తాగునీరు అందక, సుమారు 320 కోళ్లు మృతి చెందడం అత్యంత దురదృష్టకరం మాత్రమే కాదు --- ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. రైతు కష్టాన్ని అర్థం చేసుకోని వ్యవస్థ వైఫల్యం ఇది.

శాలిగౌరారం మండలం వ్యాప్తంగా పరిస్థితి ఇదే విధంగా ఉంది. లైన్మెన్లు తమ విధులు నిర్వర్తించకుండా, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని పనులు చేయించడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం పూర్తిగా



దెబ్బతింది. గ్రామాల్లో కరెంటు సమస్యలు రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతున్నాయి.

ఈ విషయంపై శాలిగౌరారం ఏఈ గారిని, నల్లగొండ డీఈ గారిని సంప్రదించినప్పటికీ సరైన స్పందన లేకపోవడం అత్యంత విచారకరం. బాధ్యతల నుండి తప్పించుకోవడం కాదు --- ప్రజల సమస్యలపై స్పందించడం అధికారుల ప్రథమ కర్తవ్యం.

మా డిమాండ్లు:

కోళ్ళ మృతి చెందిన ఘటనపై తక్షణ విచారణ చేపట్టాలి

రైతు నూక గణేష్ గారికి పూర్తి నష్టపరిహారం వెంటనే అందించాలి

నిర్లక్ష్యం చేసిన ఏఈ, లైన్మెన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

మండలంలో విద్యుత్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి, అత్యవసర సేవలను బలోపేతం చేయాలి

ఇంకా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోకపోతే, ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడం తప్పదని హెచ్చరిస్తున్నాము.

"రైతు నష్టం -- ప్రభుత్వ నిర్లక్ష్యం... ఇక సహించేది లేదు!"



## అకాల వర్షాలతో దిక్కుతోచని స్థితిలో రైతులు : జూలకంటి రంగారెడ్డి

అర్వపల్లి, మే 07 : రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి సెంటర్లను తెరచి 40 రోజులవుతున్నా, రైతులు సెంటర్లకు ధాన్యాన్ని తెచ్చి 50 రోజులవుతున్నా కాంటాలు కాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని.. వెంటనే కాంటాలు పెట్టి రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం అర్వపల్లి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి రైతుల ఆవేదనను ఆలకించి మాట్లాడారు. ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యం సుమారు 50 రోజులవుతున్నా కాంటాలు పెట్టక వాతావరణ పరిస్థితులు అకాల వర్షాలు వస్తున్న సందర్భంగా ఆరుగాలం కష్టం చేసి పండించిన వడ్లకు కోనే దిక్కులేక పరిస్థితి తట్టుకోలేని రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఆదుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్య వైఖరితో మిల్లర్లు సెంటర్ నిర్వాహకుల అవకతవకుల కారణంగా ఆలస్యమవుతుందని విచారణ వ్యక్తం చేశారు. రైతే రాజు అని చెప్పుకుంటూ కనీసం రైతుల వైపు కానీ రైతు పండించిన పంట వైపు గాని చూడకుండా కాలయాపన చేస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసే స్థితిలో లేదన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే కాంటాలు వేగవంతం చేసి వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెబుతూ కనీసం రైతు పండించిన పంటను కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉన్నదని అధికారులు మిల్లర్లు కలిసి రైతులను మోసం చేసి దగా చేస్తూ ఒడ్లు బాగాలేవని తక్కువ చేసి దిగుమతి చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోలు విషయంలో వెంటనే కాంటాలు పెడుతున్నామని చెబుతున్నా దానికి విరుద్ధంగా ఐకెపి సెంటర్‌లో రైతులు ఎండలో మంచినీరు లేక ధాన్యాన్ని పట్టాలు కిరాయి తెచ్చుకుని ఎన్నో రోజులు అవుతున్నా కాంటాలు పెట్టక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా స్పందించి పది రోజుల్లో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, నమ్మాలి వెంకటేశ్వర్లు, కోట గోపి, పులుసు సత్యం, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, వజ్జ శ్రీనివాస్, గండ వెంకట్ రెడ్డి, రజిత, సంపత్, వెంకన్న, నిమ్మల కోటి, అబ్బులు, కొమ్ము విజయకుమార్, బొడ్డు సైదులు, కనుక మల్లేష్, కోటమర్తి సుజాత, దేవులపల్లి వీరారెడ్డి, మర్రి సైదులు, సంపత్ రాజు, సైదయ్య, వీరయ్య, సాయికుమార్, రామావత్ రాములు, ఎల్లవుల ఆవులయ్య, శిఖ రవికుమార్, మద్ది రాజయ్య, బొల్లం గోపయ్య, అరిగ వీరస్వామి, రావుల వెంకన్న, వినయ్ కుమార్, కొప్పు సరోజ, బొల్లం జానయ్య, సిగ శ్రీనివాస్, పనస భద్రయ్య పాల్గొన్నారు.

## దూసుకొస్తున్న ద్రోణి..

### రెండు తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన..!

భానుడి భగభగలతో అల్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. కర్ణాటక నుంచి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజులపాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పులవల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి వాతావరణం చల్లబడే అవకాశం ఉందని తెలిపింది.తెలంగాణ వార్తలు

ఇక తెలంగాణ విషయానికి వస్తే.. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతోపాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాలవర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగవద్దని అధికారులు సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా రైతులు కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు.

# శాలిగౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో సురేష్ అనే వ్యక్తిని పోలీసులు కొట్టినట్లు వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం

### - జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్గొండ టౌన్ మే 7 (వార్త వేదిక సూర్య)

శాలిగౌరారం పోలీస్ స్టేషన్ పరిధిలో గిరగాని సురేష్ అనే వ్యక్తిని పోలీసులు కొట్టినట్లు జరుగుతున్న ప్రచారం, సోషల్ మీడియా కథనాలు పూర్తిగా అవాస్తవమని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ స్పష్టం చేశారు.వాస్తవ సంఘటనలపై సమగ్ర విచారణ అనంతరం పూర్తి వివరాలను వెల్లడించారు.

తేదీ 01-05-2026 న సాయంత్రం సుమారు 07.00 గంటల సమయంలో శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన యనమల్ల శంకర్ (40), వృత్తి తాపీ మేస్త్రి, అత్యవసర సేవల నెంబర్ 100 కు కాల్ చేసి గిరగాని సురేష్ మరియు అతని కుటుంబ సభ్యులు తన ఇంటిపైకి వచ్చి దాడి చేస్తున్నారని సమాచారం అందించాడు.

సమాచారం అందుకున్న వెంటనే విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది పి.సి. శ్రీనివాస్ మరియు పి.సి. విక్రమ్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామంలోకి వెళ్తున్న సమయంలో రోడ్డుపై గిరగాని సురేష్ మరియు విఠల్ కనిపించగా, యనమల్ల శంకర్ ఇంటి వివరాలు అడిగారు. ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న సురేష్ అసభ్య పదజాలంతో మాట్లాడడంతో, పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేయకుండా పోలీసులు అక్కడి నుండి వెళ్లి ఇతరుల ద్వారా శంకర్ ఇంటికి చేరుకుని వివరాలు సేకరించారు.

విచారణలో గిరగాని సురేష్ కుటుంబానికి మరియు అతని పెదనాన్న కుటుంబానికి ఇంటి గోడ నిర్మాణానికి సంబంధించిన వివాదం ఉన్నట్లు తెలిసింది. ఆ గోడను యనమల్ల శంకర్ నిర్మించగా, అదే విషయమై తేదీ 01-05-2026 న సాయంత్రం సుమారు 04.00 గంటలకు శంకర్ మరియు సురేష్ కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న గిరగాని సురేష్ శంకర్‌పై అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి దిగినట్లు విచారణలో వెల్లడైంది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తోపులాట జరగగా, సురేష్ కిందపడటంతో అతనికి పెదవులు, కనుబొమ్మలు మరియు ఇతర శరీర భాగాలపై స్వల్ప గాయాలు అయినట్లు తెలిసింది. అనంతరం సురేష్ సిమెంట్ రాయి విసరగా అది శంకర్ ఛాతీపై తగిలినట్లు సమాచారం.

తర్వాత అదే రోజు సాయంత్రం సుమారు 06.30 గంటల సమయంలో గిరగాని సురేష్, అతని తండ్రి వెంకన్న, తల్లి నీలమ్మ మరియు విఠల్ కలిసి శంకర్ ఇంటికి వెళ్లి అతడిని బయటకు లాక్కొచ్చి దాడి చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో యనమల్ల శంకర్ మళ్లీ 100 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాడు.

పోలీసులు శంకర్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లాలని సూచించిన అనంతరం, అదే సమయంలో గిరగాని సురేష్ కూడా 100 నెంబర్‌కు కాల్ చేశాడు. ఈ సమాచారం ఆధారంగా కానిస్టేబుళ్లు శ్రీనివాస్ మరియు విక్రమ్ సురేష్ నివాసానికి వెళ్లగా, అక్కడ సురేష్ మరియు అతని కుటుంబ సభ్యులు పోలీసులపై తీవ్ర ఆగ్రహంతో ప్రవర్తించినట్లు వెల్లడైంది.

పోలీసుల వివరాల ప్రకారం, మద్యం మత్తులో ఉన్న సురేష్ పోలీసులను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, విధి నిర్వహణపై ప్రశ్నిస్తూ గొడవకు దిగాడు. ఈ సమయంలో సురేష్ తండ్రి వెంకన్న మరియు విఠల్ పోలీసులు ధరించిన చొక్కాలు పట్టుకొని దురుసుగా ప్రవర్తించగా, సురేష్ తన చేతిలో ఉన్న కూరను పోలీసులపై విసిరినట్లు తెలిపారు. కూరలోని కారం కానిస్టేబుళ్ల కళ్లలో పడటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

పోలీసులు అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లే ప్రయత్నం చేస్తున్న సమయంలో సురేష్, వెంకన్న మరియు విఠల్ కలిసి రాళ్లతో దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో కానిస్టేబుల్ శ్రీనివాస్ తలకు గాయం కాగా, సుమారు 200 మీటర్ల వరకు రాళ్లతో తరుముతూ దాడి చేసినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం పోలీసులు అక్కడి నుండి సురక్షితంగా బయటపడి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.

ఈ ఘటనపై తేదీ 02-05-2026 న కానిస్టేబుళ్లు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా శాలిగౌరారం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 81/2026 కింద సెక్షన్లు 121(1), 532 తీ/ష 3(5) దీచీూ ప్రకారం కేసు నమోదు చేయబడింది.

అదే రోజు గిరగాని సురేష్, గిరగాని వెంకన్న మరియు విఠల్‌లను అదుపులోకి తీసుకున్న అనంతరం, చట్టపరమైన విధానాల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ చెక్ అప్ నిర్వహించగా, వైద్యులు ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన ధృవీకరణ పత్రాలు జారీ చేశారు. అనంతరం నిందితుడిని సంబంధిత కోర్టులో హాజరు పరచడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మాట్లాడుతూ, శాలిగౌరారం పోలీసు సిబ్బంది గిరగాని సురేష్‌ను కొట్టడం గానీ, అతని కుటుంబ సభ్యులను అసభ్య పదజాలంతో దూషించడం గానీ జరగలేదని స్పష్టం చేశారు. పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసు విధుల నిర్వహణలో సహకరించాలని, చట్టం మరియు శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడవద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఆటో కార్మికులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



### ప్రగతిశీల ఆటో డ్రైవర్స్ ౚ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యూ)

నల్లగొండ బ్యూరో, మే 7 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కార్మికులు సరైన గుణపాఠం చెప్పుతారని ఐ ఎఫ్ టీ యూ జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్ అన్నారు. నల్లగొండ నగరంలోని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ కార్యాలయం శ్రామిక భవన్ లో అధ్యక్షులు కత్తుల చందు అధ్యక్షతన ఆటో కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ..రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని అన్నారు. ఉచిత బస్ సౌకర్యం కారణంగా జీవనోపాధి కోల్పోతున్న ఆటో ౚ మోటార్ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూ,,లు ఇస్తానని హామీ ఇచ్చి నేటికు రెండున్నర ఏండ్లు గడుస్తుందిని మండిపడ్డారు.

ఆటో కార్మికులు అప్పులు చేసి జీవనోపాది కొనసాగించడానికి ఆటోలు నడుపుతున్నారని, ఇప్పటికే ప్రైవేట్ ఫైనాన్స్ దోపిడీ, పోలీస్, ట్రాఫిక్ చాలండ్లు, కుటుంబ పోషణ, అనారోగ్యం, పిల్లలు చదువులు, ఇంటి అద్దెలాంటి సమస్యలతో సతమాతమవుతున్నారని అన్నారు. నేడు ఉచిత బస్ పథకంతో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని అన్నారు. ఆటో కార్మికులకు ఇస్తానన్న ఆర్థిక సహాయం డబ్బులు గత రెండున్నారేండ్ల కు మొత్తం కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ ఆటో యూనియన్ నాయకులు కత్తుల చందు,జడిగం భరత్, దేసిడి అంజయ్య, కట్టేకుంట్ల రవి, దండు రమేష్, గోపు శ్రీనివాస్ రెడ్డి, జక్కల అశోక్, కంచి శ్రీను, మేడి నరేందర్, మేగవత్ నిరంజన్, సోమ నర్సయ్య, సాయి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## సకాలంలో లారీలు పంపాలి

### సీరియల్ పాటించాలి

### 11 న కలెక్టరేట్ ధర్నా : సిపిఎం

నల్లగొండ బ్యూరో, మే 7 (వార్తా వేదిక సూర్య )

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన ట్రాన్స్పోర్ట్ లారీలు సకాలంలో వచ్చే విధంగా చూడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ పట్టణం లోని గంధంవారిగూడెం హక వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కొంతమంది రాజకీయ నాయకులు తమ ఇష్టానుసారం సీరియల్ పాటించకుండా కాంటాలు వేసి పంపిస్తున్నారని ఆరోపించారు. సెంటర్ ప్రారంభించి 40 రోజులు అవుతున్న 50 శాతం దాన్యం కూడా ఎగుమతి కాలేదని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వరుస క్రమంలో సీరియల్ పాటిస్తూ ధాన్యం కాంటాలు వేయాలని డిమాండ్ చేశారు. లారీలు సకాలంలో ధాన్యానికి సరిపడా రాకపోవడంతో కాంటావేసిన ధాన్యం తరుగు రైతు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం పట్టని ప్రభుత్వంపై ఈనెల 11 న జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని రైతాంగం పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదో డివిజన్ సిపిఎం నాయకులు బొమ్మ నాగరాజు, రైతులు కంబాలపల్లి మధు, కే వెంకట్ గౌడ్, శంకర్, రాములు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ అంబటి వీరమ్మ జీవితం చిరస్మరణీయం

### ఎం. డేవిడ్ కుమార్, సిపిఐ (యం-యల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు

నల్లగొండ బ్యూరో, మే 7 (వార్తా వేదిక సూర్య )

ఇటుకల పహాడ్ గ్రామంలో విప్లవోద్యమానికి అండదండలందించిన కామ్రేడ్ అంబటి వీరమ్మ జీవితం చిరస్మరణీయం అని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ అన్నారు. సీపీఐ (యం-యల్)న్యూడెమోక్రసీ సీనియర్ కార్యకర్త కామ్రేడ్ అంబటి రాములు తన జీవిత సహచరి వీరమ్మలు కమ్యూనిస్ట్ పార్టీ తొలితరం నుండి వారు అమరులయ్యే వరకు తాము నమ్ముకున్న కమ్యూనిస్ట్ రాజకియాలను వమ్ము చేయకుండా నిరాడంబరంగా నిలబడ్డారని గుర్తు చేశారు. తామే కాకుండా తమ కడుపు పంటను కూడా విప్లవోద్యమానికి అందించారని తెలిపారు. గ్రామంలో జరిగే సారా,



భూస్వామ్య వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొన్నారని తెలిపారు. వృద్ధాప్యంతో అమరులైన రాములు, వీరమ్మ జీవితాలను స్పూర్తిగా తీసుకొని నేటితరం ఉద్యమించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, వీరమ్మ తనయుడు ఏ.ఐ.కె.యం.యస్ జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జి రవి, వేముల శంకర్, జిల్లా నాయకులు అంబటి నర్సయ్య, కృష్ణమూర్తి, బూరుగు సత్తయ్య, చింతల ప్రభాకర్, అంబాటి మహేష్లతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొని పూల మాలలతో నివాళులు అర్పించారు.

# తాటి చెట్టు కూలీ రైతు మృతి బొడ్డుగూడెంలో విషాదం



**మోత్కూరు (అడ్డగూడూరు), మే 07 (వార్త వేదిక సూర్య ):** అడ్డగూడూరు మండలం బొడ్డుగూడెం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పొలంలో తాటి చెట్లను తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు కూలీ మీద పడటంతో ఓ రైతు మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన చుక్క బిక్షం (42) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తన వ్యవసాయ భూమిలో సాగునీటి కోసం ఇటీవల బోరు వేయించుకున్నాడు. పొలంలో ఉన్న తాటి చెట్లను తొలగించే పనులు గురువారం చేపట్టిన సమయంలో ప్రమాదం జరిగింది. చెట్టును తొలగిస్తుండగా ఒక్కసారిగా తాటి చెట్టు అతనిపై పడటంతో తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు వెంటనే 108 సమాచారం ఇవ్వడంతో అక్కడి చేరుకున్న 108 అంబులెన్స్ లో స్థానికులు కుటుంబ సభ్యులు సహాయంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఓ కూతురు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో విషాదం నెలకొంది. గ్రామంలో అందరిని కలుపుకపోయే బిక్షం అకాల మృతి చెందడంతో బొడ్డుగూడెం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# మృతురాలి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేత



**మోత్కూరు, మే 07 (వార్తా వేదిక సూర్య)** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన బోనాల సోమక్క ఇటీవల ఆకాల మృతి చెందారు. గురువారం సోమక్క దశదినకర్మ సందర్భంగా ఆయన కుమారుడు అయిలయ్య బాల్య స్నేహితులు సోమక్క కుటుంబాన్ని పరామర్శించి ఒక క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిలయ్య బాల స్నేహితులు ఎర్రవెల్లి ముత్తయ్య, ఎర్రవెల్లి నర్సయ్య, తొంట వెంకటేష్, ఎర్రవెల్లి పరశురాములు,తొంట తిరుపతయ్య, ఎర్రబెల్లి పరుశరాములు తొంట నర్సయ్య, తొంట భాస్కర్, ఎర్రబెల్లి ఆవిలిమల్లు, ఎర్రవెల్లి శ్యామ్ పాల్గొన్నారు.

# అరూరు పిఏసిఎస్ చైర్మన్‌గా చిట్టెడి



**వలిగొండ, మే 7 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో అరూరు పి ఏ సి ఎస్, చైర్మన్ గా చిట్టె డ్డి వెంకట్ రామ్ రెడ్డి తిరిగి నియమతులయ్యారు. ఈ కార్యక్రమానికి పి ఏ సి ఎస్ డైరెక్టర్లు మరియు వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టె డ్డి జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచి జినుకల దానయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులుబండారు నరసింహారెడ్డి, ఆవుల సత్యనారాయణ, వలిగొండ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు చిలకమర్రి కనకాచారి, మాజీ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ , ఆరూరు రజక సంఘం అధ్యక్షులు వెలిమినేటి సంతోష్ కుమార్ , కొత్త కాపు నర్సిరెడ్డి, ముప్పిడి జలంధర్, సి ఓ కృష్ణ , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావుకి ఆత్మీయ స్వాగతం పలికిన బి ఆర్ ఎస్ నాయకులు



**రామన్నపేట,మే 7 (వార్త వేదిక సూర్య) :** ఖమ్మం నుండి హైదరాబాదు వెళుతున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్ రావు ని మరియు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ని పెదకాపర్తి గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన వెల్లంకి గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోచబోయిన మల్లేశం,ఇంద్రపాల నగరం సర్పంచ్ గరదాసు విక్రమ్ మరియు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# నూతన డిజిపిని కలిసిన సామేల్




**మోత్కూరు, మే 07 ( వార్తా వేదిక సూర్య ):** ఇటీవల రాష్ట్ర డిజిపి గా బాధ్యతలు చేపట్టిన సి.వి. ఆనంద్ ను గురువారం హైదరాబాద్ లోని డీజీపీ కార్యాలయంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు ఈ సందర్భంగా సామేల్ మాట్లాడుతూ మీ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలకు మెరుగైన భద్రత సేవలు అందించాలని కోరారు. భవిష్యత్ లో ఆనంద్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నాగరాజు గౌడ్ గౌరీ అన్నదానం

**మహేశ్వరం మే 07వార్త వేదిక సూర్య** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ (సంగయపల్లీ ) గ్రామ వాస్తవ్యులు బోల్గామ్ ప్రవళిక బోల్గామ్ నాగరాజు గౌడ్ గారీ కుటుంబ సభ్యులు,శనివారం రోజు రాంపూర్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయశీ దగ్గర భజన కార్యక్రమానికి విచ్చేసే భజన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున ఈ యొక్క కార్యక్రమానికి గ్రామ భజన భక్తులు, పరిసర భజన భక్తులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాము.



# వగ్గు మల్లయ్య పోరాటం వెలకట్టలేనిది : బెజడి కుమార్

**యాదగిరిగుట్ట మే 7 (వార్త వేదిక సూర్య) :** దోపిడీ, పీడనలకు గురవుతున్న పేదలు, కష్టజీవులు, కార్మికులు, రైతాంగం మొత్తం శ్రామిక వర్గం విముక్తి పోరాటంలో పాల్గొని మరణించిన కామ్రేడ్ వగ్గు మల్లయ్య ప్రజా ఉ ద్యమాలలో, పోరాట దారుల్లో, ఎగిరే ఎర్రని జండా రెపరెపలల్లో మనకు కనిపిస్తాడని, పోరాట పథమై వినిపిస్తాడని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ తెలిపారు. కాచారం గ్రామంలో సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు కామ్రేడ్ వగ్గు మల్లన్న సంతాప సభను సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సంతాప సభకు పార్టీ జిల్లా నాయకులు బేజాడి కుమార్ అధ్యక్షత వహిస్తూ

కామ్రేడ్ మల్లన్న స్మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జనార్ధన్ మాట్లడుతూ వగ్గు మల్లన్న సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టినప్పటికి సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీలో సాహసోపేతమైన పాత్రను పోషించాడని అణగారిన వర్గాల ప్రజలకు అన్ని విధాల స్వేచ్ఛ,సమానత, సౌకర్యాలు ఉండాలని దోపిడీ,పీడన నశించాలని పోరాడిన పార్టీ నాయకత్వానికి, ప్రజలకు, అజ్ఞాతవాసంలో ఉన్న అన్నలకు తానై పార్టీ, ప్రజా ఉద్యమ అవసరాలు తీర్చాడని మల్లన్న సేవలను కొనియాడారు. ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి మాట్లాడుతూ, రైతాంగ పోరాటానికి మద్దతుగా ప్రత్యక్ష పోరాటంలో పాల్గొన్న కామ్రేడ్ వగ్గు మల్లన్న నిజాయితీ కలిగిన విప్లవ రైతని, కూలీ, కార్యకర్తగా క్రియాశీలక పాత్రను పోషించాడని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు లేక, వారి ధాన్యాన్ని సకాలంలో కొనకపోవడంతో రైతులు చాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం రైతులను ఏ మాత్రం పట్టించుకోకుండా, ధాన్యానికి స్వామినాథన్ ఇచ్చిన కమిషన్ సిఫారసులను అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సీఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# మోడీ సభను విజయవంతం చేయండి బిజెపి నాయకులు

**యాదగిరిగుట్ట మే 7 (వార్త వేదిక సూర్య) :** పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, పరేడ్ గ్రౌండ్ సభను దృష్టిలో పెట్టుకొని సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చుయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ హైదరాబాద్ రానుండడం పట్ల హర్షంవ్యక్తం చేశారు . పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం, తెలంగాణ ప్రజల అదృష్టమని, సంతోషం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ తెలంగాణ రాకతో సంతోషంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పదో తారీఖు న హైదరాబాద్ లో గల పరేడ్ గ్రౌండ్ లో జరుగు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేష్, కార్యదర్శి ప్రభాకర్, సీనియర్ నాయకులు లెనకల్ పల్లి శ్రీనివాస్, శ్యామ్ సుందర్, బండారపు మల్లేష్, మిర్యాల కృష్ణ, విజయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.




# ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**సర్పంచ్ దేవేందర్ నాయక్**

**మహేశ్వరం మే 07వార్త వేదిక సూర్య** మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ లో నిరుపేదలైన వారిని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గంగారం గ్రామానికి చెందిన సలేకుల అనిత ఎ/శీ యాదయ్య కు , గ్రామ సర్పంచి దేవేందర్ నాయక్ సహకారంతో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయడంతో, అతి తొందరలోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న శుభ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయడం జరిగింది, ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ, ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలని గ్రామంలోని ఇంకా పేదవారు ఎవరైనా ఉంటే గుర్తించి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ సహకారంతో, సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఇందిరమ్మ ఇండ్లు, వీధిలైట్లో సిసి రోడ్లు పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయిస్తానని గంగారం గ్రామపంచాయతీ ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాన్ని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ మెంబర్స్ ఎం మోహన్, ఎం రవి,ఎం ధర్మ, ఎం దేవా, కే రాజు, గ్రామ సెక్రెటరీ నవీన్ యాదవ్, భాగ్యమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**- సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు వీరయ్య**

**రామన్నపేట,మే 7 (వార్త వేదిక సూర్య) :** రాష్ట్ర ప్రజలకు కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు ఎస్. వీరయ్య డిమాండ్ చేశారు. రామన్నపేట పార్టీ కార్యాలయంలో కూరెళ్ళ నరసింహా చారి అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరయ్యి మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం అధికారం చేతపట్టి మూడు సంవత్సరాలు కావస్తున్నా అనేక ప్రజా సమస్యలు ఎక్కడికి అక్కడే పేరుకు పోయాయని అన్నారు. ప్రజా పాలన అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రేస్ ప్రభుత్వం గ్రామాల్లో ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని అన్నారు. ఉపాధి కూలీలు,రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు అన్నీ వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు.పాలకులు నేల విడిచి సాము చేస్తే తగిన గుణ పాఠం చెబుతారని అన్నారు. ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలు కాలేదని మహిళలకు 2500రూ. ఉపాధి కూలీలకు 1200రూ. ఇస్తామని వాటి ఊసు ఎత్తడం లేదని ఆసరా పింఛన్ కోసం అనేక మంది ఎదురు చూస్తున్నారని, రెండో దఫా ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికీ అమలు చేయాలని అన్నారు.విద్యార్థులకు ఫీజు రియంబెర్స్ మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఫాసిస్టు ప్రభుత్వం అవాలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర శాసన సభలో వ్యతిరేక తీర్మానాలతో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల్ని కాలరాసే లేబర్ కోడ్ లను రాష్ట్రంలో అమలు చేయకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహా, జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు బల్గురు అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నరసింహా చారి, కందుల హనుమతు, జంపాల అండాలు, మండల కమిటి సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, వేముల సైదులు,ఎండీ రషీద్, గొరిగే సోములు, తోలుపునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మోత్కూరు, మే 07 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణానికి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి ట్రాక్టర్ యూనియన్ నాయకులు పల్లపు యాదయ్య గురువారం అకాల మృతి చెందారు. ఆయన అకాల మృతి పట్ల ట్రాక్టర్ యూనియన్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబం సభ్యులను పరామర్శించి ట్రాక్టర్ యూనియన్ నాయకులు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు పురుగుల మల్లయ్య,ఉపాధ్యక్షులు నల్ల ప్రభాకర్, నాయకులు మెంట యాదగిరి, కొప్పుల రవీందర్ రెడ్డి, గొలుసుల సమ్మయ్య, నల్ల నాగయ్య మేడి నర్సింహ్మా, ఏలే గిరి,పంగ రమేష్, గొలుసుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు..

# పలు వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ వాణి భరత్ గౌడ్



**యాదగిరిగుట్ట మే 7(వార్త వేదిక సూర్య) :** చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ బరిగే రమ్య రామచందర్ పట్టణం లోని 2వ, 3వ వార్డులలో పార్కులు, డ్రైనేజ్, సిసి రోడ్లను సందర్శించి, సౌకర్యాలు లేని చోట్ల సిసి రోడ్లు, డ్రైనేజ్ లైన్లను వేయిస్తామని అన్నారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో 2వ వారు కౌన్సిలర్ బూడిద మధు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈవోకి వినతి పత్రం ఇచ్చిన యాదాద్రి పరిరక్షణ కమిటీ

## కొండపైన వర్తక సంఘంలోని అన్ని షాపులకు టెండర్ వేయాల్సిందే..

- కొత్తవారికి అవకాశం లేకుండా తక్కువ కిరాయిలతో షాపులను నిర్వహిస్తున్నారు.
- మే 31 లోపు షాపులకు టెండర్ వేయాలి. యాదాద్రి పరిరక్షణ కమిటీ





**యాదగిరిగుట్ట మే 7 (వార్త వేదిక సూర్య) :** యాదాద్రి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కొండపైన ఈవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా కొత్త టెండర్లు లేకుండా వారి ఇష్టానుసారంగా రాజకీయ పలుకుబడితో వర్తక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని కొత్తవారికి అవకాశం లేకుండా తక్కువ కిరాయిలతో దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా రెన్యువల్ కాకుండా వీళ్ళ పలుకుబడితో అడ్డుకుంటున్నారు. స్థానిక నిరుద్యోగులు తక్కువ జీతాలకు దూర ప్రాంతానికి వెళ్లి పని చేయాల్సి వస్తుంది. వీరి వల్ల దేవస్థానానికి నష్టమే కాకుండా భక్తులను కూడా దోపిడికి గురి చేస్తూ స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశం లేకుండా చేస్తున్నారు. ఇట్టి షాపులను మే 31 లోపు వేలం వేయకుంటే జూన్ 1 నుండి స్థానిక నిరుద్యోగులు అందరూ కొండపైకి వెళ్లి కొబ్బరికాయలు, పూలు, పండ్లు, వస్త్రాలు అమ్ముకుంటాం అని తెలిపారు .

ఈ కార్యక్రమంలో సుదుగు జీవన్ రెడ్డి, కాటబత్తిని ఆంజనేయులు, దేవ పూజ అశోక్, గుండు నరసింహ , మిరియాల కృష్ణ, సతీష్ బట్టు, వంగపల్లి అరుణ్, బండి అనిల్, మందోజు నరేష్, కర్రె ప్రవీణ్, గుండు కుమార్, ఆరె కుమార్, కొన్నే ప్రశాంత్, గోపగాని ప్రసాద్, కర్రె శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్

**,మహేశ్వరం మే 07వార్త వేదిక సూర్య :** మహేశ్వర మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పి.ఏ.సి.ఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్, ఈ ఈ సందర్భంగా పాండు యాదవ్ మాట్లాడుతూ, వరి ధాన్యం క్వింటలుకు 'గ్రేడ్ 'ఎ రకానికి రూ 2389, సాదారణ రకానికి రూ 2369, సన్న దాన్యానికి ప్రోత్సాహంగా ప్రభుత్వం క్వింటాలుకు రూ 500/- లు బోనస్ ఇవ్వనున్నట్టు చెప్పి ఎట్టి పరిస్థితుల్లో దళారులకు ధాన్యం అమ్మవద్దని అన్నారు, మొక్కజొన్న :- కందుకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మాత్రమే కొనుగోలు చేస్తున్నారు, కాబట్టి మహేశ్వరం మండల మొక్కజొన్న రైతులు అక్కడికి తీసుకు వెళ్లి విక్రయించాలని కోరారు, అలాగే కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొని రావల్సిన పత్రాలు :- ఆధార్ కార్డు, జిల్లా కలెక్టర్ నియమించబడిన అధికారి ధృవీకరణ పత్రం, పట్టాదారు పాస్ పుస్తకము బ్యాంక్ ఖాతా నెంబర్, ఐఎఫ్ సి కోడ్ బ్యాంక్ పాస్ పుస్తకం కాపి జతచేయాలి,బ్యాంకులో ఖాతా పనిచేస్తున్నట్లుగా బ్యాంక్ అధికారులు నుండి ధృవీకరణ పత్రం తీసుకు రావాలన్నారు,ఈ కార్యక్రమంలో



పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్లు, కాడమోని ప్రభాకర్, పోల్కం బాలయ్య , నాగుల సత్యనారాయణ , ఆవుల నర్సింహా , కొండూరి నర్సమ్మ , మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ , ఉప సర్పంచ్ జొరల రమేష్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు, మంచే పవన్ యాదవ్ , కటికల పరమేష్ , ఆవులకాడి శ్రీశైలం , అయిల్ల రమేష్ గౌడ్ , చాంద్ పాషా, సీఈవో షఫీక్ , అసిస్టెంట్ సీఈఓ ఐలయ్య , విజయేందర్ , రాములు , బాబయ్య , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయానికే రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి



**మోత్కూరు, మే 07 ( వార్త వేదిక సూర్య),:** రైతులు సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ వ్యవసాయానికే ఇవ్వాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రభావతి డాక్టర్ అనురాధ లు అన్నారు. గురువారం మండలంలోని దత్తప్పగూడెం క్లస్టర్ రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు "అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు నాణ్యమైన విత్తనాల ఎంపిక విధానం, రైతులు వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు అనుసరించడం ద్వారా దిగుబడులు, ఆదాయం పెంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వద్దేమాన్ కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారులు టి గోపినాథ్, ఆర్ సింహ ప్రసాద్, ఎంపీడీవో బాలాజీ, పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు గుండు యాదగిరి, పైళ్ల నర్సిరెడ్డి, బీసు వెంకటయ్య రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**